# నూతన దీపాలు

## ఒక క్రొంగొత్త కాంతి చైతన్య ధార

సంచిక: 9 ప్రతి: 2

2022

ఆరోదర్శన్ ట్రస్టు

హైదరాబాద్

13.12.67.

Institute of Human Study

Blessings

*"India must be Reborn, because her Rebirth is Demanded by the Future of the World. India cannot perish, our race cannot become extinct because among all the divisions of mankind it is to India that is reserved the highest and the most splendid destiny, the most essential to the future of the human race. It is she who must send forth from herself the future religion of the entire world, the Eternal Religion which is to harmonise all religion, science and philosophies and make mankind one soul."*

***Sri Aurobindo (SABCL Vol. 1 p. 66)***

# నూతన దీపాలు

ఒక క్రొంగొత్త కాంతి చైతన్య ధార

ఆరోదర్శన్ ట్రస్టు
హైదరాబాద్

# విషయ సూచిక

సంచిక : 9 జనవరి : 2022 ప్రతి : 2

**విషయము** **పుట**

1. ముందుమాట 1

2. మహీయ మార్గనిర్దేశకత 3

- రచన : శ్రీమతి సునీత శేఖర్

3. అంతర్గత వైఖరి 10

- అనువాదం: శ్రీమతి పద్మశ్రీ

4. భారతీయ యువతకు ఒక పిలుపు 12

అనువాదం: శ్రీమతి పద్మశ్రీ

*5.* నిరాశకు కారణాలు... 15

- అనువాదం: శ్రీ రామ కృష్ణ

6. యువ భారతానికి ఇదే మా పిలుపు 20

- అనువాదం: శ్రీమతి వాణి

# ముందుమాట

దీనిలో సాధారణంగా కీ.శే.ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు ఆంగ్లములో వ్రాసిన పుస్తకాలనుండి ఎంపిక చేసిన వ్యాసం తర్జుమాలను ప్రచురిస్తాము. కానీ ఈ సంచికలో శ్రీ మాత, అరవిందులు వివరించిన మాటలకు తెలుగు అనువాదాలను ప్రచురిస్తున్నాము.

‘ఈ ఉన్నతస్థితి స్థాపించ బడే వరకూ జ్ఞానము-అజ్ఞానము, కాంతి-చీకటి, మరణము-జీవితము, దుఃఖము-సుఖము, బాధ- సంతోషము లాంటి వాటిల్లో దేని నీ తప్పించుకోలేము. ఒక దశలో జ్ఞానంగా అనిపించినది అ పూర్ణ జ్ఞానం కావచ్చు. ఒకసారి జరిగిన చెడు తర్వాత కాలంలో మంచిగా పరిణమించచ్చు. ఒక దుఃఖం వలన మనలో పరివర్తన జరిగి అది మనల్ని కాంతి వైపు నడిపించవచ్చు.’

" మనం ఏ రూపంలో వున్నా, మన తప్పులు, ప్రస్తుత విధి ఎంత బలీయంగా వున్నా ఇదంతా ప్రవాహ వురవడి తప్ప అంతకన్నా ఎక్కువ కాదు. ఒక మహీయ మార్గదర్శకత వీటన్నింటి నుండి మనల్ను నడిపిస్తుంది. మన చివరి గమ్యమైన  భగవదానందము, ఏకత మన జన్మహక్కులు ." అంటారు శ్రీ అరవిందులు అని శ్రీమతి సునీతా శేఖర్ గారు తన వ్యాసం మహీయ మార్గనిర్దేశకత లో తెలిపారు.

“మీకు మీరే అధిపతి.మీ గురించి మాత్రమే గాకుండా మీకు సంబందించిన విషయాలలో మీ జీవిత పరిస్థితులలో మీరే అధిపతి. మీరు తీసుకునే పైఖరి ప్రత్యేకంగాఆధారపడి ఉంటుంది. ఇది మీకు కొత్త దిగంతాలను తెరుస్తుంది” అంటారు శ్రీ మాత అని శ్రీమతి పద్మశ్రీ గారు అంతర్గత పైఖరి లో అన్నారు.

దేశంఅంటే ఒక మట్టి పెళ్ల కాదు లేదా ప్రసంగం యొక్క బొమ్మ కాదు, లేదా మనసు యొక్క కల్పన కాదు. అది ఒక పరాక్రమవంతమైన శక్తి, అన్నీ శక్తుల సమ్మిళితం. అన్నారు శ్రీ అరవిందులు అని ' భారతీయ యువతకు ఒక పిలుపు' అనే వ్యాసం లో అన్నారు పద్మశ్రీ గారు.

నిరాశకు గురి కాకుండా ఉండటం ఒక అతి ముఖ్యమైన విషయం. నీవు ఒకవేళ నిరాశలో ఉంటే ప్రతి శక్తిని కోల్పోతావు అప్పుడు నువ్వు జడత్వంలో కూరుకుపోతావు. నువ్వు కచ్చితంగా నిరాశను తిరస్కరించాలి నిరాశ అనేది తీవ్రమైన అహం భావనకి గుర్తు. నిరాశను ఎలా నిమంత్రించ వచ్చు? నిరాశను , నియంత్రించడానికి చాలా సులువైన మార్గం ఉంది అని శ్రీ మాత ఆ మార్గాలను తెలిపారు అని శ్రీ రామ కృష్ణ గారు తన వ్యాసం '**నిరాశకు కారణాలు**' లో వివరించారు.

చివరిగా '**యువ భారతానికి ఇదే మా పిలుపు**' అనే శ్రీమతి వాణి గారి వ్యాసం లో 'భారతదేశ భవిష్యత్తుకు భారతీయులు చేసే కృషి ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలవాలి. అంతే కాకుండా ఆ కృషి వలన తన నిజమైన స్థానాన్ని భారతదేశం తిరిగి పొందాలి' అది ఏ విధంగా సాధ్యపడవచ్చు అనే వివరణ శ్రీ మాత మాటలలోనే వ్యాసం చదివి తెలుసు కుంటే బాగుంటుందిగా!

ఈ సంచికలో శ్రీ మాత, శ్రీ అరవిందులు వ్రాసిన వ్యాసాలను తెలుగులో అనువదించిన వాటిని మనమూ చదివి తెలుసుకుందాం!



# మహీయ మార్గనిర్దేశకత

సాధారణంగా జీవితంలో ఒక లక్ష్యాన్ని సాధించాలనుకున్నపుడు మార్గంలో కష్టాలు, ఆటంకాలు ఎదుర్కోవలసి రావటం సహజం. ఫలితాన్ని పొందటంలో చాలా సార్లు పరాజయాన్ని ఎదుర్కోవటం జరుగుతుంది. అప్పుడు మన నిర్ణయంగానీ, మనం అనుసరించిన ప్రణాళిక గానీ తప్పు అని ఖచ్చితంగా చెప్పలేము. అపజయాల నుండి మనకు సాయం లభించివుండచ్చు. ఈ కష్టాలు, ఆటంకాలు మన చైతన్య పరివర్తనకు దారితీయవచ్చు. ఒక్కోసారి పడిపోవటమనే ది లేవటానికి, లక్ష్య సఫలతకు మార్గం కావచ్చు. జనన మరణాలు కూడా వ్యక్తి ఉన్నతి కోసం అంచెలుగా జరిగే పరిణామంలో ప్రక్రియలే. ఈ విశ్వంలో జరుగుతున్నదేదీ వ్యర్థం కాదు. వీటన్నింటి ద్వారా ఒక బలమైన మార్గదర్శకత మనలను నడిపిస్తూ వుంది.

**రెండు రకాల దృక్పథం**

ప్రపంచంలో రెండు రకాల దృక్పథం కనిపిస్తుంది. ఒకటి- ప్రపంచం అచైతన్యం మీద, అజ్ఞానం మీద ఆధారపడివుంటుంది. తప్పు, బాధ, మరణం, దుఃఖం ఇవన్నీ అవసరమే అనిపిస్తాయి. రెండవది- ప్రపంచం కాంతి, జ్ఞానము, సత్యము, మంచి ,సంతోషము, సమత్వాల వైపు చేసే కృషి. ప్రపంచానికి అర్థం ఈ వైరుధ్యంలోనే వుంది. ఇది పరిణామ క్రమం. మొదట కనిపించే అంధప్రకటన వెనుక ఉన్నత విషయాల వైపు దారితీసే క్రమం వుంది. ఇది వ్యక్తిని, ప్రపంచాన్ని వైరుధ్యాల ద్వారా

ఉన్నత స్థితి వైపుగా నడిపిస్తుంది. ప్రపంచంలో కనిపించే వైరుధ్యాల లక్ష్యం ఇదే. ఈ ఉన్నతస్థితి స్థాపించ బడే వరకూ జ్ఞానము-అజ్ఞానము, కాంతి-చీకటి, మరణము-జీవితము, దుఃఖము-సుఖము, బాధ- సంతోషము లాంటి వాటిల్లో దేనినీ తప్పించుకోలేము. ఒక దశలో జ్ఞానంగా అనిపించినది అ పూర్ణ జ్ఞానం కావచ్చు. ఒకసారి జరిగిన చెడు తర్వాత కాలంలో మంచిగా పరిణమించచ్చు. ఒక దుఃఖం వలన మనలో పరివర్తన జరిగి అది మనల్ని కాంతి వైపు నడిపించవచ్చు.

ఈ ప్రపంచాన్ని సృష్టించిన దైవం దీనికి ప్రభువు. మనం చేసే పొరపాట్లు ఆయన గమనంలోని అడుగులు. మన జీవితంలోని పరిణామాల క్రమం ద్వారా ఆయన పనిచేస్తాడు. జీవితంలో సంఘర్షణలతో కష్టంగా శ్వాసిస్తూ ముందుకు నడుస్తున్నామనుకుంటాం. కానీ మన పాపాలు, కష్టాలు, దుఃఖాల ద్వారా ఆయన పనిచేస్తాడు. ఆయన జ్ఞానం మన చైతన్యాన్ని అతిక్రమిస్తుంది. వీటన్నింటి వెనుక వీటి ద్వారా మనల్ని నడిపించే భగవంతుడి మార్గదర్శకత వుంది. మనం ఎదుర్కొనే దుఃఖం గానీ, మనలోని బలహీనతలు గానీ వాటి అవసరాన్ని బట్టి మనకు సంభవిస్తాయి. వాటి నుండి మనం నేర్చుకోవాల్సిన పాఠం వుంటుంది. పరివర్తనం చెందటానికే అవి జరుగుతాయి. అజ్ఞాన అహంకారాలలో బందీగా వున్న మనసును ఇటువంటి మార్గ నిర్దేశకతతోనే భగవంతుడు విడుదల చేస్తాడు. పూర్తిగా చీకటిని తప్పించి వెలుగును మాత్రమే తెచ్చే మార్గనిర్దేశకత అంటూ వుండదు. భగవంతుడు వీటి నుండి కొనసాగే ట్లుగా చేస్తూనే మార్గనిర్దేశం చేస్తాడు. దీంతో మన చైతన్యంలో పరివర్తన సంభవించి దైవం వైపుగా అడుగేస్తాము.

**సత్యప్రకాశంలోకి పరివర్తన**

ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడు అలా అభివ్యక్తమవ్వటమన్నది కాలపరిణామంలో నెమ్మదిగా జరిగినది కాదు. ఎంతో జాగ్రత్తగా దశాబ్దాలుగా పరిణమిస్తూ వచ్చి, ఒక పరిపూర్ణ స్థితికి చేరిన ఆ సమయంలో భగవానుడు ఆవిధంగా దర్శనమిచ్చాడు. సకలం అనివార్యంగా కురుక్షేత్రంలో జరిగే ఘోర వినాశనం దిశగా సాగుతూనే వచ్చింది. బేధ భావాన్ని ఐకమత్యంగా, ద్వేషాన్ని ప్రేమగా, దుఃఖాన్ని ఆనందంగా రూపాంతరీకరించడానికే  ఘటనలన్నీ నిర్దేశించబడ్డాయి. మన జీవితంలోనిసంఘటనలకు కారణం బయట వెతుక్కుంటాం. మానవనేత్రం ప్రతి సంఘటనకు కార్య కారణ సంబంధం అంటగడుతుంది. వాటికి కారణం మన అంతరంగంలోని స్పందనలే. ఈ స్పందనలే సంఘటనల రూపంలో నిగూఢ భాషలో మనకు తారసిల్లాయి. ఇలా జ్ఞానప్రకాశంతో అర్జునుడి హృదయంలోని చీకటులను నశింపజేసినట్లుగా మనకు పరమాత్మ మార్గదర్శకం చేస్తాడు.  ఇందుకు ఆయన ఏ విధానం అనుసరిస్తాడు అంటే ఆయనకు ఏ పద్ధతీ లేదు, అన్ని పద్ధతులు ఉన్నాయి. మన స్వభావానికుండే శక్తి సామర్థ్యాలను బట్టి అత్యుత్తమ విధానాలను, క్రమంగా సహజ రీతిలో వ్యవస్థీకరిస్తాడు. దానిని అనుసరించడమే ఆయన కార్యక్రమ సరళి. ఈ విధానాలు బాహ్యంలో మనకు అప్రధానంగా కనిపించే వాటిని  అన్వయించుకుంటూ చివరకు సత్యప్రకాశంలోకి పరివర్తన చెందిస్తాయి.

బాహ్య దృష్టితో చూస్తే ఇది మన అవగాహనకు అందదు. కనిపించే రూపాల వెనుకకు వెళ్ళి అక్కడున్న శక్తులను, వాటి పని విధానాన్ని అర్థం చేసుకున్నపుడే ఇది అనుభవంలోకి వస్తుంది. మనం ప్రస్తుతంలో బందీలం. వర్తమానాన్ని తప్ప మరో దాని గురించి ఆలోచించం. వర్తమానంలో కూడా జీవన పరిస్థితులకు, ఇంద్రియాలకు బద్ధుల మై బ్రతుకుతున్నాం. వీటిని అధిగమించి వర్తమానం ఎక్కడకు దారితీస్తోంది? ఇంద్రియాలు మనకు అందించేది ఎంతవరకు సత్యమైన సమాచారం? అని ఆలోచించడంలేదు. ఉపరితల మనసు కేవలం అసంపూర్ణ దృశ్యాలనే చూస్తుంది. అంతరంగ లోతులలోకి పయనించినపుడు మన వెనుక వుంటూ మనల్ని నడిపించే భగవంతుడి మార్గదర్శకత అర్థమవుతుంది. అప్పుడు మాత్రమే వివిధ శక్తుల కేళిని దగ్గరగా చూసి వాటి సంకల్పాన్ని అందుకొంటాం.

**రక్షణకవచం**

మనం దైవంతో సంబంధం ఏర్పరచుకొన్నపుడే మన జీవిత పరిస్థితులను ఒక కొత్త కాంతిలో చూడగల్గుతాం. మనకు తెలియకుండానే ఈ పరిస్థితులన్నీ మన చైతన్య వృద్ధికి తోడ్పడతాయి. మనం నిర్వర్తించవలసిన కార్యం వైపు, మనం పొందవలసిన అభివృద్ధి వైపుగా మనల్ని నడిపిస్తాయి. కేవలం విజయం మాత్రమే కాకుండా, అపజయాలు, సంఘర్షణలు ఇవన్నీ ఒక లక్ష్యం కొరకు దైవం చేత నడిపించబడేవే. కానీ ఈ మార్గనిర్దేశం ఒక్కో వ్యక్తికి ఒక్కోరకంగా పనిచేస్తుంది. వ్యక్తి స్వభావాన్ని, జీవన పరిస్థితులను, చైతన్యాన్ని, అభివృద్ధిని ఆధారంగా చేసుకుని ఇది పనిచేయటం జరుగుతుంది. ఒక్కసారి మనం చేరిన గమ్యం వంక పరీక్షగా

చూసుకుంటే ఇందులో మనం చేసిన ప్రయత్నాన్ని, కృషిని, పడ్డ సంఘర్షణలను ఒక సాధనంగా దైవం ఉపయోగించుకున్నట్లుగా అర్థమవుతుంది. ఎందుకంటే మనంతట మనమే గమ్యాన్ని చేరటానికి పని చేయక పోయి వుండచ్చు. కానీ మన మనసు, మన సంకల్పం, జీవితం పట్ల మన దృక్పథం, మన ఉద్దేశ్యాలు, చలనాలు ఇవన్నీ కలిసి మన మార్గాన్ని నిర్ణయిస్తాయి. ఇవి దుఃఖానికి దారి తీసినా దైవనిర్దేశం వీటిని మన ఎదుగుదలకు తోడ్పడేలా చేస్తుంది. దారి తప్పుతున్నట్లుగా కనిపించినా ఆత్మకు అవసరమైన అనుభవాన్ని సమకూరుస్తాయి. మన అంతరాత్మ క్రమరహిత గమనానికి సరైన కారణం అవగతమవుతుంది.

" మనం ఏ రూపంలో వున్నా, మన తప్పులు, ప్రస్తుత విధి ఎంత బలీయంగా వున్నా ఇదంతా ప్రవాహ ఉరవడి తప్ప అంతకన్నా ఎక్కువ కాదు. ఒక మహీయ మార్గదర్శకత వీటన్నింటి నుండి మనల్ని నడిపిస్తుంది. మన చివరి గమ్యమైన భగవదానందము, ఏకత మన జన్మహక్కులు " అంటారు సావిత్రిలో శ్రీఅరవిందులు. దైవంతో మనం దగ్గర సంబంధంలో ఉన్నపుడే, మనకు సహాయం చేసి మనల్ని నడిపించే ఒక రక్షణ కవచం ఏర్పడుతుంది. ఈ రక్షణ అన్ని కష్టాలను, దుఃఖాలను, ప్రమాదాలను పక్కకు తోసేయదు. కానీ వాటి ద్వారా మనల్ని తీసుకుపోయి, వాటి నుండి బయటకు వచ్చే ట్లు చేస్తుంది.

**భగవంతుని బృహత్తర పధకం**

పైనుండి ప్రవహించే **దివ్య శక్తి ఎప్పటికీ పనిచేస్తుంది. అహంకారంతో కూడిన ఆలోచనలతో పనిచేస్తాం కాబట్టి దీనిని గుర్తించలేము. మనలో పనిచేసే**

విశ్వజనీనమైన శక్తిని మన స్వశక్తిగా ప్రకటించుకుంటాం.  అహంకారపూరిత లక్ష్యాలు మనల్ని ఆక్రమించడం వలన దైవ నిర్దేశిత ముసుగులో వుంటుంది. అహంకారం తగ్గే కొద్దీ ముసుగు తొలగటం ప్రారంభమవుతుంది.  సత్యం గురించిన స్పష్టత పెరిగే కొద్దీ ఆత్మజ్ఞానం చోటుచేసుకుంటుంది. అప్పుడు మన జీవితంలోని మలుపు లు, మనం పడ్డ సంఘర్షణలు, ఎదుర్కొన్న జయాపజయాలు ప్రస్తుతమున్న స్థితికి ఎలా తోడ్పడ్డా యో అర్థమవుతుంది. నిరంతరం భగవంతుడి హస్తం మన వెన్నంటే వుంటూ ఎలా నడిపిస్తుందో తళుక్కుమని మెరుస్తుంది. అంతేకాదు మన ఆలోచనలను, సంకల్పాలను, భావోద్రేకాలను ఒక అతీత దివ్య జ్ఞాని ఎలా పరివర్తనం చెందించాడో తెలుస్తుంది. ఈ అభివృద్ధి మన స్వప్రయత్నంతో వచ్చింది కాదని, దైవం తన ప్రతిరూపానికి మనల్ని తయారుచేసుకుంటున్నాడని అర్థం చేసుకుంటాం. మన గోప్యమైన గమ్యం మనలో, బయట దైవాన్ని చూడటం, తెలుసుకోవటం, మనమే దైవం కావటం, దైవత్వాన్ని అమలుపరచటం. ఇది మన జన్మకు చైతన్యవంతమైన ప్రయోజనాన్ని కల్పిస్తుంది.

భౌతిక దృష్టితో చూస్తే ఈ ప్రపంచాన్ని విధి పాలిస్తున్న ట్లుగా అనిపిస్తుంది. ఏకైక అత్యావశ్యక సర్వోత్కృష్ట ఫలితాన్ని ఏ సంకల్పమూ దూరం చేయలేదు, ఏ విధీ మార్చలేదు. ఈ భూమిమీద జరిగే ది, జరగడానికి సిద్ధంగా ఊర్ధ్వంలో వున్నది అంతా భగవంతుడి బృహత్తర పధకంలోని అంశాలే.  అతీంద్రియ ఆధ్యాత్మిక దృక్పధంతో చూస్తే ఈ గందరగోళం వెనుక వున్న సర్వోత్కృష్ట ప్రభువు మార్గదర్శకత

కనిపిస్తుంది. ఈ మహీయ మార్గదర్శకత మనిషిని అతడి అత్యున్నత విధి వైపుగా నడిపిస్తుంది.

శ్రీమతి  సునీత శేఖర్



OM Sri Aurobindo Mira

Open my mind, my heart, my life
to your Light, your Love, your Power.
In all things may I see the Divine.

SRI AUROBINDO

## ఇది మీకు కొత్త దిగంతాలను తెరుస్తుంది

శ్రీ మాతారవిందులు

ఇది మీకు కొత్త దిగంతాలను తెరుస్తుంది. విషయాలు, పరిస్థితులు, జీవితంలోని అన్ని కదలికలు మరియు చర్యల ప్రభావం దాదాపు ఒకరి వైఖరిపై ఆధారపడి ఉంటుందని గ్రహించే స్థితి ఉంది. తమలోని విషయాలు మంచివి లేదా చెడ్డవి కావు అని గ్రహించడానికి తగినంత స్పృహ వచ్చే క్షణం ఉంది. అవి మనకు సంబంధించి మాత్రమే ఉంటాయి. వాటి ప్రభావం మనపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అదే విషయం, అదే విధంగా, మనం దానిని భగవంతుని బహుమతిగా, దైవిక దయగా, పూర్తి సామరస్యం ఫలితంగా తీసుకుంటే, మనం మరింత స్పృహతో, బలంగా, మరింత నిజం కావడానికి సహాయపడుతుంది. సరిగ్గా అదే పరిస్థితి, విధి నుండి వచ్చిన దెబ్బగా మనపై చెడు ప్రభావం చూపాలనుకునే చెడు శక్తిగా, ఇది మనల్ని నిర్బంధిస్తుంది, మనల్ని బరువుగా ఉంచుతుంది మరియు మన నుండి స్పృహ మరియు బలం, సామరస్యాన్ని దూరం చేస్తుంది. పరిస్థితి కూడా సరిగ్గా అదే విధంగా ఉంటుంది - దీనిలో, మీ అందరికీ ఈ అనుభవం కలిగి ఉండాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే మీకు అది ఉన్నప్పుడు, మీకు మీరే అధిపతి అవుతారు. మీ గురించి మాత్రమే కాకుండా మీకు సంబంధించిన విషయాలలో, మీ జీవిత పరిస్థితులలో మీరే అధిపతి. మరియు మీరు తీసుకునే వైఖరి ప్రత్యేకంగా ఆధారపడి ఉంటుంది. తలలో సంభవించే అనుభవం కాదు, అది అక్కడ ప్రారంభమైనప్పటికీ, శరీరంలోనే సంభవించే అనుభవం.

ఇది మీకు కొత్త దిగంతాలను తెరుస్తుంది, ఇది ఒక మార్గం, ఇది పరివర్తనకు దారి తీసే మార్గంలో ఒక అడుగు.

అనువాదం : శ్రీమతి పద్మశ్రీ

**This Opens New Horizons to You**
**From – The Inner Attitude**
**Words of Sri Aurobindo and The Mother**



# భారతీయ యువతకు ఒక పిలుపు

శ్రీ అరవిందులు

భారతదేశం మనకు జనని మన దేశాన్ని మన తల్లిగా చూడకపోతే మనం ఆమెను ఎలా ప్రేమించగలము, ఆరాధించగలము, మరియు ఆమెకు ఎలా సేవ చేయగలము?

**భారతమాత**

భారతమాత భూమి యొక్క ముక్క కాదు,ఆమె ఒక శక్తి, దైవత్వం, అన్ని దేశాలకు అలాంటి దేవి వారి వారి ప్రత్యేక ఉనికికి మద్దతు ఇస్తుంది. మరియు దానిని ఉనికిలో ఉంచుతుంది. అటువంటి జీవులు వారు ప్రభావితం చేసే పురుషులకంటే నిజమైనవి మరియు శాశ్వతంగా వాస్తవమైనవి, కానీ అవి ఉన్నత స్థాయికి చెందినవి.

**దేశం అంటే ఏమిటి?**

దేశం అంటే ఏమిటి?మన మాతృదేశం ఏమిటి? అది ఒక మట్టి ముక్క కాదు, లేదా ప్రసంగం యొక్క బొమ్మ కాదు లేదా మనసు యొక్క కల్పన కాదు. అది ఒక పరాక్రమవంతమైన శక్తి. అన్ని శక్తుల సమ్మిళితమే దేశంగా రూపొందుతుంది. భవానీ మహిష మర్దిని, అన్ని మిలియన్ల దేవతల శక్తినుండి ఉద్భవించినట్లే ఒకే శక్తితో సమావేశమై ఐక్యతతో కలిసిపోయింది. మనం భారతదేశం అని పిలుచుకునే శక్తి భవాని భారతి, మూడువందల మిలియన్ల ప్రజల శక్తి యొక్క సజీవ ఐక్యత.

ప్రతి దేశం మానవత్వంలో అభివృద్ధి చెందుతున్న ఆత్మ యొక్క శక్తి, లేదా శక్తి మరియు అది మూర్తిభవించిన నియమావళి ద్వారా జీవిస్తుంది. భారతదేశం భరత శక్తి. గొప్ప ఆధ్యాత్మిక భావన యొక్క జీవనశక్తి, మరియు దానికి విధేయత ఆమె ఉనికి యొక్క నియమం ఎందుకంటే దాని పుణ్యమే ఆమె దివ్య దేశాలలో ఒకటి. ఇది మాత్రమే ఆమె అద్భుతమైన పట్టుదల మనుగడ మరియు పునరుద్ధరణ యొక్క శాశ్వత శక్తి యొక్క రహస్యం.

**మన ఆరాధన వస్తువు**

మాతృభూమి తనను తాను భూమి యొక్క విస్తారమైన లేదా వ్యక్తుల సమూహంగా కాకుండా మనసు యొక్క కంటికి బహిర్గతం చేసేది వరకు కాదు. ఆమె ఆధిపత్యం చేయగల సౌందర్య రూపంలో గొప్ప దివ్య మరియు మాతృ శక్తిగా రూపుదిద్దుకునే వరకు కాదు. ఈ చిన్న చిన్న భయాలు మరియు ఆశలు తల్లి సేవల పట్ల సర్వత్ర శోషించబడి అభిరుచిలో మాయమైపోతాయని మరియు అద్భుతాలు చేసి నాశనం చేయబడిన దేశాన్ని రక్షించే దేశభక్తి పుడుతుందని మనసు మరియు హృదయాన్ని స్వాధీనం చేసుకోండి.

మన మాతృభూమిలోని దైవత్వం తప్ప మరి రాజకీయ ఆరాధన వస్తువును, స్వేచ్ఛ తప్ప ప్రస్తుత రాజకీయ ప్రయత్నాల వస్తువును గుర్తించలేము. మరియు జాతీయ విముక్తి వైపు మన పురోగతికి నిజంగా సహాయపడడం లేదా అడ్డుకోవడం తప్ప రాజకీయంగా మంచి లేదా చెడుగా ఏ పద్ధతిని , చర్యను గుర్తించలేము.

రాజకీయాల్లో ప్రేమకు స్థానం ఉంది.

అది దేశం కోసం, దేశ ప్రజల కోసం, జాతి యొక్క కీర్తి, గొప్పదనం మరియు ఆనందం కోసం, దివ్యమైన ఆనందం తోటి వారి కోసం దహించుకోవడం వారి బాధల నుండి పారవశ్యం, దేశం మరియు స్వేచ్ఛ కోసం ఇంకొకరి రక్త ప్రవాహాన్ని చూసిన ఆనందం, జాతి పితామహులలో మరణం లో ఐక్యత యొక్క ఆనందం మాతృభూమి,భారతీయసముద్రాల నుండి వీచే గాలులు, భారతీయ కొండల నుండి ప్రవహించే నదులు, భారతీయ ప్రసంగం,సంగీతం,కవిత్వం, సుపరిచితమైన దృశ్యాలు,శబ్దాలు, అలవాట్లు వినడంలో దాదాపు భౌతిక ఆనందం యొక్క అనుభూతి, వేషధారణ మన భారతీయ జీవన విధానాలు, ఇది ఆ ప్రేమకు భౌతిక మూలం. మన గతం యొక్క గర్వం, వర్తమానం యొక్క బాధ, భవిష్యత్తు పట్ల మక్కువ దాని కాండము మరియు కొమ్మలు. స్వీయ త్యాగం, తనను తాను మరిచిపోవడం, గొప్ప సేవ, దేశం కోసం గొప్ప ఓర్పు దాని ఫలం. మరియు దానిని సజీవంగా ఉంచే రసమే దేశంలో భగవంతుని మాతృత్వం యొక్క సాక్షాత్కారం, తల్లి యొక్క దర్శనం, తల్లి యొక్క జ్ఞానం, తల్లి యొక్క నిత్యచింతన, ఆరాధన మరియు సేవ.

అనువాదం : శ్రీమతి పద్మశ్రీ

India – Our Mother

From - A Call to the Youth of India

Sri Aurobindo and The Mother



## నిరాశకు కారణాలు

మనమేదైనా చేయాలనుకున్నప్పుడు తరచుగా వచ్చే ఇబ్బంది కరమైన పరిస్థితుల వలన నిరాశకు గురవుతాము. నిర్వీర్యం అయిపోతాము. నీవు బలహీనుడవు అయితే నిరాశ నిన్ను జయిస్తుంది. ఒకవేళ నీవు మానసికంగా బలంగా ఉంటే నువ్వు నిరాశను జయించగలవు. ప్రతి నెరవేరని కోరిక ప్రతి ఇబ్బందికరమైన పరిస్థితి నిన్ను నిరాశ పరుస్తుంది. సామాన్యమైన జీవితంలో సంతోషం అసాధారణ స్థితి, కానీ నిజమైన పరిస్థితులను అర్థం చేసుకోగలిగితే సంతోషం ఎక్కువ కాలం నిలుస్తుంది. మనం ఎప్పుడూ నిరాశను మన దరికి రానీయకూడదు ఎందుకంటే నిరాశ మన సంతోషాన్ని దూరం చేస్తుంది. నవ్వడం అనేది ఒక బలం, నవ్వును ఎప్పుడు మరిచిపోకూడదు. నిరాశని జయించడంలో నీ నవ్వు, నీ నమ్మకం, నీ విశ్వాసం ఎల్లప్పుడూ తోడ్పడతాయి.

నిరాశకు గురి కాకుండా ఉండటం ఒక అతి ముఖ్యమైన విషయం. నిరాశ అనేది బలహీనతకు గుర్తు ఏదైనా చెడు జరిగినప్పుడు ప్రతికూల పరిస్థితిలో సహాయ నిరాకరణలోను నిరాశ ఉంటుంది. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు నిరాశ సహజం, కానీ నిరాశ అనేది మంచిది కాదు, నిరాశ చెడు చేస్తుంది, అని తెలిసిన మనం అదే కోరుకుంటాం, నిరాశను అధిగమించే ప్రయత్నాలను వాయిదా వేస్తాం దానికి కారణాలు కూడా చెప్తాం. మానసిక వికాసంలో మనం నిరాశను అధిగమించాలని అనుకోకపోతే మనం నిరాశను జయించలేము. మానసిక రుగ్మతలో ఆలోచనలు, భావనలు అంటే నిరాశ, తిరుగుబాటు బాధ. భౌతిక రుగ్మత అంటే మన శారీరక రోగాలు.

నీవు ఒకవేళ నిరాశలో ఉంటే ప్రతి శక్తిని కోల్పోతావు అప్పుడు నువ్వు జడత్వంలో కూరుకుపోతావు. నువ్వు కచ్చితంగా నిరాశను తిరస్కరించాలి నిరాశ అనేది తీవ్రమైన అహం భావనకి గుర్తు. నిరాశ దరి చేరినప్పుడు మనం మనతో ఇలా చెప్పుకోవాలి, 'నేనొక తీవ్రమైన అనారోగ్య స్థితిలో ఉన్నాను నేను తప్పకుండా బాగవ్వాలి'. నువ్వు ఇబ్బంది, నిస్పృహ, బాధను పొందుతున్నావు. ఇవాళ పరిస్థితులు బాలేవు కానీ నిన్న ఇవే పరిస్థితులు బాగున్నాయి ఎందుకంటే నిన్న నువ్వు మంచి ఆలోచన స్థితిలో ఉన్నావు మరియు అర్థం చేసుకున్నావు. నిన్నలా పరిస్థితులు ఇవాళ లేవు నిన్న చాలా అందంగా ఆనందంగా ఉంది. ప్రపంచం ఎప్పుడూ ఒక లాగా ఉండదు మనం పరిస్థితులను అర్థం చేసుకోవాలి. మనం సంతోషంగా లేము దానికి సమాధానం మన దగ్గరే ఉంటుంది. ప్రస్తుతం నేను సంతోషంగా లేను అంటే నేను శ్రద్ధగా కావాల్సింది చేయలేదు అని అర్థం, ఈ విషయం మనం అర్థం చేసుకోవాలి.

**<u>నిరాశ నివారణ</u>**

నిరాశను ఎలా నియంత్రించ వచ్చు? నిరాశను , నియంత్రించడానికి చాలా సులువైన మార్గం ఉంది . మన జీవితంలో నిరాశ సంభవిం చినప్పుడు మనం అల్లాడి పోతాము. స్పృహను కోల్పోతాము. ఎపుడైతే స్పృహని తెచ్చుకుని మళ్లీ జీవితాన్ని ముందుకు తీసుకెళ్తామో అప్పుడే నిరాశనుండి బయటకు వస్తాం . ఉన్నతమైన మనసు , అత్యంత ఉన్నతమైన ఆలోచనలు మాత్రమే నిరాశను దూరం చేస్తాయి . ఈ రెండింట మాత్రమే ఆ శక్తి ఉంది .

నిరాశ రెండు కారణాల వల్ల రావచ్చు .. 1. సంతృప్తి లేక పోవడం . 2 ) శారీరక అలసట ( విశ్రాంతి లేకపోవడం) ఈ రెండు సందర్భాలలో నిరాశకి గురి

అవుతాము. కావల్సినంత నిద్ర చాలా ముఖ్యం . మన పరిస్థితులను అంచనా వేయాలి . కారణాలు తెలుసుకోవాలి . అపుడే నిరాశ నుండి బయట పడతాము . మనల్ని మనం ప్రశ్నించుకోవాలి . నిరాశ ఎపుడు? మన కోరికలు , వాటిని నెరవేర్చే విధానం . అవి నెరవేరకపోతే అసంతృప్తి కలుగుతుంది.

మనం మన అంతర్గత ఆలోచనలను ఎప్పుడూ అంచనా వేస్తూ మన సంతృప్తిని అంచనా వేస్తూ మన నిరాశను జయించగల గాలి. ఏకాగ్రత , సంతృప్తి , కృతజ్ఞత , ఆరోగ్యం ఈ విషయాలన్ని నిరాశకు వ్యతిరేకం కనుక మనం పై విషయాలని  పాటిస్తూ ఉండాలి . మనుషులలో పోరాట గుణం ఉండాలి ఇది కష్టం కానీ అది మనల్ని కాపాడుతుంది..

ఒక వ్యక్తికి చాలా అనుభవాలు ఉంటాయి. ఏదైనా విషయం మనకు అనుకూలంగా జరగలేదని అంటే మొదటిసారి కష్టంగా ఉంటుంది. కానీ అదే తర్వాత, ముందు ముందు ఈ అనుభవాలే సహాయం చేస్తాయి. ఎలాంటి పరిస్థితుల్లో ఆయన మన ఏకాగ్రత, అనుభవం, పట్టుదల ఆత్మవిశ్వాసం ఇవన్నీ ఎలాంటి నిరాశను అయినా జయించేలా చేస్తాయి.

మీ కష్టాలను అడ్డంకులను చిరునవ్వుతో ఎదుర్కోండి. తప్పులు చేశామని ఏడవడం, మంచి స్థాయికి చేరుకోలేదని నిస్సత్తువగా ఉండడం సరి అయినది కాదు. ఇవన్నీ మీరు చిరునవ్వుతో తరిమికొడతారు. ఎన్ని తప్పులు చేసినా చిరునవ్వుతో ఒకటి నిర్ణయించుకోండి మళ్లీ తప్పులను పునరావృత్తం చేయకూడదని. మీ కష్టాలను ఆనందంగా ఎదుర్కోండి. మార్చలేని అడ్డంకులను ఉల్లాసంగా వ్యతిరేకించండి. శత్రువును మట్టు పెట్టడానికి ఉత్తమ మార్గం మన నవ్వు. ఎంత గొడవ పడినా, పట్టుదలతో ఉన్నా, శక్తి నీరసించి పోయినా ఒక నవ్వు

నవ్వి చూడండి ఆత్మవిశ్వాసం, నవ్వు శత్రువుకి అంతరాయం కలిగిస్తాయి. వారి ఉపాయాలలో వినాశనాన్ని వ్యాప్తి చేస్తుంది. మిమ్మల్ని విజయవంతంగా ముందుకు తీసుకు వెళుతుంది. శత్రువుని నవ్వుతూ జయించడం అంటే హృదయపూర్వకంగా నవ్వడం, తగినంత నైపుణ్యాన్ని కావలసినప్పుడు ప్రయోగించడం, ఉన్నతమైన ఆలోచనలను కలిగి ఉండడం. సాధారణ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులకు అంతరాయాలకు కారణాలను వెతికి సమస్యను పరిష్కరించుకోగలిగితే అంతా సవ్యంగా జరుగుతుంది. చెడు ప్రభావాలు మిమ్మల్ని ప్రభావితం చేయకుండా ఉంటాయి.

ఎప్పుడైనా నిరాశకు గురి అయినప్పుడు నచ్చిన పనిని చేయండి, ఇష్టమైన పుస్తకాలను చదవండి. చిరునవ్వులో స్వీయ పరిపాలన సార్వభౌమ శక్తి ఉంటుంది. మీ ఆశయాలను, బాధలను, అన్నింటినీ సాధించడానికి నవ్వు సహకరిస్తుంది, ఇది ఒక శక్తివంతమైన ఆయుధం.

“నవ్వు” అంటే కేవలం పెదాలపై ఉండేది కాదు. ఏదైనా వ్యతిరేకమైన పరిస్థితులను ఇబ్బందులను, నిరాశను, ధైర్యంగా ఎదురు నిలబడి విశ్వాసాన్ని చూపి విజయం సాధించగల “ ఒక గొప్ప శక్తి.”

విశ్వాసం ఎంత ముఖ్యమో విశ్వాసం ఎంత అద్భుతమో మీరు నిజంగా నమ్మినప్పుడే తెలుస్తుంది. విశ్వాసంతో పాటు దైవం కూడా సహాయపడతాడు. ఎప్పుడూ మన వంతు ప్రయత్నం ఉన్నప్పుడే దైవిక శక్తి కూడా అదనపు సహాయం అవుతుంది. అన్ని ప్రమాదాలను, ఇబ్బందులను అంతర్లీనంగా బలమైన మరింత విశ్వాసంతో ఎదుర్కునే శక్తిని ఇస్తుంది.

ఏదైనా అత్యంత విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి విశ్వాసం, దైవం మీద నమ్మకం రెండూ అవసరం. నిరాశ మిమ్మల్ని కదలకుండా చేస్తుంది. కానీ మీ పై మీకున్న నమ్మకం నిరాశను జయించేలా చేస్తుంది. అచంచలమైన విశ్వాసం మరియు దైవిక దయ సంపూర్ణ శాంతియుతంగా ప్రశాంతంగా ఉండడానికి సహకరిస్తుంది.

నిరాశను ఎదుర్కోవడానికి పరిస్థితులను అర్ధం చేసుకోవాలి, కారణాలను తెలుసుకొని పరిష్కారం కనుక్కోవాలి. నమ్మకం, ఆత్మవిశ్వాసం, దైవ సహకారం, మీ హృదయపూర్వక చిరునవ్వు ఈ శక్తులు మాత్రమే మిమ్మల్ని నిరాశ నుండి బయట పడేస్తాయి. ఎప్పుడూ నమ్మకాన్ని కోల్పోవద్దు చిరునవ్వుతో అన్ని సాధించుకోవాలి.

అనువాదం : శ్రీ రామ కృష్ణ

Cause of Depression & Cure of Depression

From – DEPRESSION – IT'S CAUSE AND CURE



## యువ భారతానికి ఇదే మా పిలుపు

ప్రతి మనిషికి ఏదో ఒక సమయంలో దేశ సేవ చేసే అవకాశం ఒకటి వస్తుంది. ఆ సమయంలో ప్రతి వ్యక్తి మాతృభూమి శ్రేయస్సుకు పాటుపడాలి. ఆ సమయంలో నీ లక్ష్యం, నీ ఆకాంక్ష, నీవు ఆర్జించిన విజ్ఞానం స్వదేశీ కానీ విదేశీ కానీ మాతృ దేశ సేవకు వినియోగించబడాలి. అలాంటి సమయం ఇప్పుడు వచ్చింది. నీ శరీరాన్ని, ఆత్మని, మనసుని, మాతృభూమి సేవకై అంకితం చేయి. బాహ్య పరిస్థితులకు ప్రభావితం కాకుండా దేశాభివృద్ధికి పాటుపడు.

.... ఈ విధంగా మీరు ప్రయత్నాలు మొదలుపెట్టండి. దేశం యొక్క భవిష్యత్తును రూపొందించే లక్ష్యంతో ఒక ఉన్నతమైన మార్పుకు నాంది పలకండి. ఇది యువత వలనే సాధ్యపడుతుంది. చలించని అచంచలమైన, స్థిరమైన ఆలోచనలతో అన్ని సంకోచాలను పక్కనపెట్టి భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి నిలపండి.

ఆధ్యాత్మికత అనేది జ్ఞానానికి సంబంధించినది. అలాంటి ఆధ్యాత్మికత భారతదేశం యొక్క గొప్ప లక్షణం. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధ్యాత్మికత పై భావాలు కూడా మారుతూ వస్తున్నవి. అలా మారుతున్న కాలానికి అనుగుణంగా అన్నింటినీ సమగ్రంగా పరిశీలించి సరియైన ఆలోచనా సరళిని అవలంబిస్తూ యువత ముందుకు సాగాలి.

"యోగస్థః కురు కర్మాణి" - అహం నశించినప్పుడు ఆత్మ మేల్కొంటుంది. అందువల్ల అహంభావం లేని జీవితాన్ని జీవించడానికి యువత అలవరచుకోవాలి. యోగం అంటే కర్తవ్య నిర్వహణలో, స్థిర చిత్తంతో ఉండటం. ఎలాంటి పరిస్థితినైనా కూడా ప్రశాంత చిత్తంతో  ఎదుర్కొనే స్థితప్రజ్ఞతను యువత సాధన ద్వారా

సాధించాలి. ఇలా సాధించినప్పుడు యువత ఒక కొత్త యుగానికి నాంది పలుకుతారు.

మరి ఇది సాధించాలి అంటే ఎలా "స్వీయ నిగ్రహం" - యువత స్వీయ నిగ్రహం కలిగి ఉండాలి. మరి వారిలో అలాంటి ఆలోచన ఎలా కలిగించాలి అంటే, నిరంతరం దాని ప్రాధాన్యత తెలియజేస్తూ ఉండాలి. ఇది ఒక నిరంతర ప్రక్రియ లాగా కొనసాగాలి. అప్పుడే యువత ధర్మ బద్ధ, ఆశయ బద్ధమైన జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుంది. ఇలా ఇది ఒక నిరంతర ప్రక్రియలాగా జరిగితే ఒక సమగ్ర భారత దేశ నిర్మాణం జరుగుతుంది.

సమగ్ర భారత దేశ నిర్మాణం అనే ఆలోచన ప్రజలందరిలోకి తీసుకుని వెళ్లాలి. దానిమీద ప్రజలకు అవగాహన కల్పించాలి. దాని ప్రాధాన్యత ప్రాముఖ్యతను వారికి తెలియజేయాలి. సామాజిక పరివర్తనకు కృషి జరగాలి. ఇలా ఈ పరివర్తన, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, విద్యాపరమైన మార్పుకు నాంది పలుకుతుంది. ఈ మార్పు ఒక్క ప్రాంతానికో, దేశానికో కాకుండా మొత్తం ప్రపంచ మార్పుకు దోహదం చేస్తుంది.

యువ భారతదేశానికి ఇదే మా పిలుపు. కొత్త ప్రపంచాన్ని నిర్మించేవారు యువకులు. కానీ అతిపోటీతత్వం, స్వార్థపరత్వం, మూఢనమ్మకాలు వ్యక్తికి కాకుండా వస్తు ప్రాధాన్యం ఇచ్చేవారు యువకులు కాదు. ఎవరైతే అంత:కరణశుద్ధితో, బుద్ధి, మనసు ఏకం చేసి క్రమశిక్షణతో గొప్ప మార్పు కోసం శ్రమించి దేశాభివృద్ధిని అందించగల రో, గతమును, వర్తమానమును తలుచుకుని బాధపడే కంటే భవిష్యత్తును నిర్మించడానికి అంకితభావంతో శ్రమించే వారు యువకులు. ఇది

ఆచరణలో సాధ్యమవుతుందా.. అని అనిపించవచ్చు. కానీ ఒక విత్తనం నుండి చిన్న మొక్క అంకురిస్తుంది, క్రమంగా ఎదుగుతుంది, అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకొని మహావృక్షమై నిలుస్తుంది. అలానే యువత భౌతిక పరిస్థితులకు ప్రభావితం కాకుండా భరతమాతసేవే మానవాళి సేవ, మానవాళి సేవే మానవత్వానికి సేవ అనుకొని అఖండ భారత నిర్మాణానికి తోడ్పడాలి. దీనిని మనసులో నిలుపుకొని, నీ బలం, బలహీనతలను తెలుసుకొని ఆత్మవిశ్వాసంతో మరియు క్రమబద్ధమైన ప్రణాళికలతో సాగితే అనితర సాధ్యమైన విజయాలు మనకు సొంతం అవుతాయి.

భారతదేశ భవిష్యత్తుకు భారతీయులు చేసే కృషి ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలవాలి. అంతే కాకుండా ఆ కృషి వలన తన నిజమైన స్థానాన్ని భారతదేశం తిరిగి పొందాలి. విభజించి పాలించడం కాకుండా పరస్పర అవగాహన మరియు సహకారాల ద్వారా పాలన సాగించవలసిన సమయం ఆసన్నమైంది.

ఒక దేశం విజయపథంలో నడవాలంటే, ఒక పార్టీ మీద లేదా పార్టీల మీద ఆధారపడి ఉండదు. ఆ పార్టీల ఐకమత్యం మీద ఆధారపడి ఉంటుంది.

జీవించే కొద్ది సంవత్సరాలు మనిషి జీవితాన్ని సార్ధకం చేసుకోవాలి. మనిషికి వయసు వలన వృద్ధాప్యం రాదు, వృద్ధాప్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు. ఏదైనా కొత్తగా చేయాలి, కొత్తదనం తేవాలి అంటే దానికి వయస్సు అవరోధం కానే కాదు.  ఒక వ్యక్తి తను చేయవలసింది చేశానని, సాధించవలసింది ఇంకా ఏమీ లేదని ఎప్పుడైతే అనుకుంటా డో నా దృష్టిలో వారు అప్పుడే వృద్ధులు అవుతారు. ఎప్పుడైతే మీరు మిమ్మల్ని మెరుగుపరచుకోవడం ఆపేస్తారో, ముందుకు సాగడం

ఆపేస్తారో, తప్పొప్పులు తెలుసుకొని మిమ్మల్ని మీరు మార్చుకుంటూ ముందుకు వెళ్లడం మానేస్తా రో, అప్పుడు మీరు నిజంగా వృద్ధులు అయినట్లు. అంటే మీరు పురోగమించడానికి బదులుగా తిరోగమనం వైపు పయనిస్తున్నా రని అర్థం.

అందుకే వెనకడుగు వేయకుండా ముందుకు సాగండి, విజయపథం వైపు అలుపెరగని పయనం సాగించండి. నిరంతర కృషి మిమ్మల్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుంది. కాబట్టి ఎప్పుడూ ముందుకు సాగుతూనే ఉండండి, సాగుతూనే ఉండండి.

అనువాదం : శ్రీమతి వాణి

A call to young India

From LIGHT FOR STUDENTS



**శ్రీ/శ్రీమతి**

కీ.శే. ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు శ్రీ మాతారవిందుల తత్త్వము మరియు యోగా గురించి ప్రవచనాలు చేశారు. అంతేకాకుండా సుమారు 30 పుస్తకాలు రచించారు. అయితే అవన్నీ ఆంగ్ల మాధ్యమంలో వున్నవి.

వారిని తెలుగువారికి పరిచయం చేయడానికి మరియు వారి రచనల ద్వారా శ్రీ మాతారవిందుల తత్త్వము మరియు యోగా గురించి అవగాహన కల్పించడానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ (Institute of Human Study) తరపున ఆరోదర్శన్ ట్రస్టు, 'నూతన దీపాలు' అనే పేరుతో సంవత్సరానికి రెండు మార్లు (జులై మరియు డిసెంబరు) పత్రికను ప్రచురిస్తుంది.

ఈ పత్రికలో ఇప్పటివరకు ప్రొ॥ రెడ్డి గారి రచనల అనువాదం మాత్రమే ప్రచురించాము. ఇప్పుడు ఇతర తెలుగు రచయితల శ్రీ మాతారవిందుల గురించి ఆముద్రితాలుగా ఉన్న వ్యాసాలను కూడా ప్రచురించాలని నిర్ణయించనైనది. ఇందుమూలముగా శ్రీ మాతారవిందుల గురించి మీరు వ్రాసిన ఆముద్రితాలుగా ఉన్న వ్యాసాలను ఈ దిగువ ఇవ్వబడిన ఈ-మెయిల్ ద్వారా అందజేసినచో వాటిని 'నూతనదీపాలు' పత్రికలో ప్రచురించగలము.

కృతజ్ఞతలతో

శ్రీ మాతారవిందుల సేవలో

కార్యదర్శి

ఐ.హెచ్.యస్. హైదరాబాదు.

Mail Id: ihs_hyd@yahoo.com

***Books written by* Prof. V. Madhusudan Reddy**

1. SRI AUROBINDO'S PHILOSOPHY OF EVOLUTION
2. MANKIND ON THE MARCH (The Movement)
3. SAPPHIRES OF SOLITUDE (Poems).
4. CELEBRATION FUTURE: THE NEXT MILLENNIUM
5. SAVITRI: EPIC OF THE ETERNAL
6. META-HISTORY
7. THE UNIVERSITY OF TOMORROW
8. AVATARHOOD AND HUMAN EVOLUTION
9. VALUES AND VALUE THEORIES
10. YOGA OF THE RISHIS
11. CHAMPAKLAL: LION OF LIGHT AND LOVE
12. NOLINIDA: A LOVING TRIBUTE
13. 7 STUDIES IN SRI AUROBINDO
14. INTEGRAL YOGA PSYCHOLOGY
15. FOOTNOTES TO THE FUTURE
16. TOWARDS A GLOBAL FUTURE:
    AGENDA OF THE THIRD MILLENNIUM
17. THE VEDIC EPIPHANY:
    VOL. I THE VEDIC VISION
18. VOL. II THE VEDIC ACTION
19. VOL. III THE VEDIC FULFILMENT
20. BEYOND RELIGION
21. PURUSHOTTAMA YOGA
22. THE ALCHEMY OF HER GRACE

***Books Edited:***

1. THE FLAME OF TRUTH
2. NOLINI - ARJUNA OF OUR AGE
3. EDUCATION AND SOCIETY
4. TOWARDS ETERNITY
5. ETERNITY IS BORN



# కీ॥శే॥ ప్రొ.వి. మధుసూదన్ రెడ్డి గారు

**జన్మదినం : 25.07.1926** **నిర్యాణం : 09.12.1996**

**జన్మస్థలం : పోచంపల్లి, నల్గొండ జిల్లా**

డా॥ మధుసూదన్ రెడ్డి గారు ఫిలాసఫీ ఆచార్యులుగా ఉస్మానియా యూనివర్సిటీలో 30 సం॥రాలు పనిచేశారు. ఎన్నో దేశాలలో శ్రీ అరవిందుల గురించి ప్రసంగించారు.

ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు, శ్రీ మాతారవిందుల భక్తుడిగా వారి సాహిత్యాధ్యయనం చేసి, వారి తత్త్వం మరియు యోగా గురించి 27 గ్రంథాలు వ్రాసారు. వారి ఆశీస్సులతో క్రింది సంస్థలను స్థాపించారు.

**మానవాధ్యయన సంస్థ**

**శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూలు**

**మాతృదర్శన్ ట్రస్టు**

**ఆరోదర్శన్ ట్రస్టు**

**శ్రీ అరబిందో ఆనందమయి ట్రస్టు**

**సర్వీస్ ట్రస్టు**

శ్రీ అరబిందో ఉద్యమాన్ని విజయవంతంగా నడుపుటలో తన సర్వస్వాన్ని ధారపోసారు.

# ఆరోదర్శన్ ట్రస్టు

మానవాధ్యయన సంస్థ (Institute of Human Study) శ్రీమాత ఆశీస్సులతో కీ.శే. ప్రొ॥ వి. మధుసూదన్ రెడ్డి గారిచే 1965లో ప్రారంభించబడినది. ఈ సంస్థ ఆరోదర్శన్ ట్రస్టును 1982లో ప్రజాహిత ట్రస్టుగా ప్రారంభించినది.

ఆరోదర్శన్ ట్రస్టు యొక్క కొన్ని ముఖ్య ఆశయాలు / కార్యక్రమాలు

- శ్రీమాతారవిందుల సాహిత్యాధ్యయనము
- శ్రీమాతారవిందులు ప్రతిపాదించిన పూర్ణ విద్యావిధానంతో పాఠశాలలు నిర్వహించుట
- వృత్తి శిక్షణాకేంద్రాలు నిర్వహించుట
- పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు
- యువతీ యువకులకు ఆధ్యాత్మిక బోధన, వగైరా

యింకా వివరాలకు : ఫోన్ : 040-27071012

**Aurodarshan Trust**

*2-2-4/1, Osmania University Road,*

*Hyderabad - 500 044.*

*E-mail : ihs_hyd@yahoo.com*